**టెండర్ నెం. 18** **దరఖాస్తు వెల రు.250/-**

**ఓం సాయి** **శ్రీ సాయి** **జయజయసాయి**

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

**(రిజిష్టర్ నెం. 646/92)**

**దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500 060**

**ఫోన్ నెం: 040–24066566; ఫ్యాక్స్ నెం. 040 – 24166566**

www.saisansthan.in

## ధుని కట్టెల సరఫరా కొరకు టెండర్ దరఖాస్తు

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, వారికి అవసరమగు ధుని కట్టెలు సరఫరా చేయుటకు ఆసక్తి గల హోల్‌సెల్ మరియు రిటెయిల్ వర్తకదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. ఆసక్తి గల ఏజెన్సీలు సంస్థాన్ P.R.O కార్యాలయములో రూ.250/- చెల్లించి దరఖాస్తు, మరియు నియమ నిబంధనల వివరములు పొందవచ్చు మరియు టెండరు ఫారములను ***సంస్థాన్ వెబ్ సైట్*** www.saisansthan.in నుండి కూడా పొందవచ్చును. అట్టి టెండరు ధరఖాస్తుకి రూ|| 250/-లు అదనంగా చెల్లించవలెను. పూర్తి చేసిన టెండరు దరఖాస్తులను సీల్డ్ కవరులో తేది: **09.03.2019** సా||.**04:00**గం||ల లోపు సంస్థాన్ P.R.O కార్యాలయము నందు టెండర్ బాక్స్‌లో వేయవలెను. అదే రోజు అనగా తేది. **09.03.2019** శనివారము సా||.**5:30**ని||లకు ఈ టెండరు తెరువబడును. ఈ టెండర్, ఈ క్రింది నియమ నిబంధనలు లోబడి సమర్పించవలెను.

## నియమ నిబంధనలు

1. సంస్థాన్ ట్రస్ట్ వారు పంపిణీ చేసిన ఫారములలో, దరఖాస్తు పూర్తి చేసి, కోరిన ఇతర పత్రములు జతచేసి సీల్డు కవర్‌లో ఈ టెండర్ దాఖలు చేయవలెను.
2. ధుని కట్టెలు తేది.**01.04.2019** నుండి తేది. **31.03.2020** వరకు ఒక సంవత్సర కాలము(**12** నెలలు) సరఫరా చేయవలెను.
3. ధుని కట్టెలు సరఫరా ప్రతి పదిహేను (**15**) రోజులకు ఒకసారి సరఫరా చేయవలెను.
4. కోరిన నాణ్యత ప్రమాణము మరియు తూకము తగిన ప్రమాణములలో లేని యెడల, లేక ఏదైనా ఇతర కారణముల వలన ధుని కట్టెలు సరఫరా తిరస్కరించినచో, సరఫరాదారులు తమ స్వంత ఖర్చుతో **24** గంటలలోపు తమ పంపిణీని వెనుకకు తీసుకొని వెళ్ళవలెను. లేనిచో అట్టి పంపిణికి సంస్థాన్ ట్రస్ట్ ఎటువంటి బాధ్యత వహించదు.

5. సరఫరా దారులు, ఫిక్స్‌డ్ ధరపై 12 నెలలు పాటు సరఫరా చేయవలెను.
6. సరఫరాదారులు, కోట్ చేస్తున్న ధర, ధుని కట్టెల సంచులు, సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్ వద్దకు సరఫరా, హమాలి, ట్యాక్స్‌లు, బ్యాంక్ ఛార్జీలు మరియు ఇతర ఏదెన్నా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి.
7. సంస్థాన్ ట్రస్ట్ వారు, పర్చేజ్ ఆర్డరు ఇచ్చిన 48 గంటలలోపు, సంస్థాన్ ట్రస్ట్ కార్యాలయ పనివేళలలో ధుని కట్టెలు సరఫరా చేయవలెను.
8. సరఫరా అయిన సమయములో ఖచ్చితంగా నాణ్యత మరియు కొలతలను సరి చూసుకొని, ధుని కట్టెలు అందినట్టుగా ట్రస్ట్ అధీకృత సిబ్బంది నుండి తగిన రశీదు (DC) పొందవలెను. అత్యవసర సమయములలో నాణ్యత 24 గంటలలోపు తెలిపే అధికారం సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.
9. సంస్థాన్ ట్రస్ట్ వారు ధుని కట్టెలు ముట్టినట్టుగా ఇచ్చిన రశీదు (DC) తో నిర్దేశించిన నిర్ణీత బిల్లును సంస్థాన్ ట్రస్ట్ వారికి ఇచ్చిన పది పనిదినములలో, వారికి చెల్లించవలసిన మొత్తము అకౌంట్ పేయి చెక్కు లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా సంస్థ పేరుమీద పెకము మొత్తము చెల్లించబడుతుంది.
10. సరఫరా దారులు తమకు నిర్దేశించిన సమయము (48 గంటల నుండి - 7 రోజుల వరకు) లోపల నిర్దేశించిన ప్రమాణముతో సరఫరా చేయనిచో, సరఫరా మొత్తం దరలో 10% ధరను అపరాధ రుసుంగా మినహాయించబడుతుంది.
11. నిర్దేశించిన తేదికి 7 రోజులలో నిర్దేశించిన ప్రమాణములతో ధుని కట్టెలు సరఫరా చేయలేకపోయినచో సరఫరా సంస్థవారి కాంట్రాక్టును ఎటువంటి నోటీసు లేకుండా రద్దుచేసె అధికారం, ట్రస్ట్ బోర్డుకు ఉంటుంది. అటువంటి సందర్భములో వారి EMDను స్వాదీన పరుచుకొనుటకు మరియు కనిష్టంగా 3 సంవత్సరాలు సంస్థాన్ ట్రస్ట్‌కు ఎటువంటి సరఫరా చేయకుండా నిరోధించుటకు సంస్థాన్ ట్రస్ట్ అధికారము కలిగి ఉంటుంది.
12. సంస్థాన్ ట్రస్ట్ వారు, సరఫరా సమయము, నాణ్యతలో మరియు ఏదెన్నా ఇతర చట్ట విరుద్దమెన్న విషయములలో సరఫరాదారు పాల్గొన్నచో, కాల పరిమితితో సంబంధం లేకుండా సరఫరా సంస్థను తొలగించే సర్వ అధికారములు కలిగియున్నారు. అట్టి సందర్భములలో EMDసొమ్మును తిరిగి ఇవ్వబడదు మరియు సరఫరాదారుని యొక్క ఎటువంటి ఆక్షేపణలు అంగీకరించబడవు.
13. సరఫరా మరియు నాణ్యత విషయములలో ఎటువంటి రకమెన్న నిబంధననెన్నా విధించే హక్కు సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది. సంస్థాన్ ట్రస్ట్‌తో చేయబడు లావాదేవీలు లిఖిత పూర్వకంగా చేయవలెను. మౌఖిక ప్రతిపాదనలు చెల్లుబాటు కావు.

14. టెండర్లను ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సంస్థాన్ ట్రస్ట్ వారికి పూర్తి అధికారము కలదు.

15. టెండర్‌లో పాల్గొనదలచిన సంస్థలు నిర్ణీత నమూనాతోపాటు E.M.D రూ|| **1000/-** (రూపాయలు ఒక వేయి మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది జతపరచవలెను.

16. అంతర్జాలము (Internet) ద్వారా డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తులకు రూ|| **250/-** (రూపాయలు రెండు వందల యాభై మాత్రమే) ల D.D ని (తిరిగి చెల్లింపబడదు) ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది దరఖాస్తు రుసుం కొరకు అదనంగా జతపరచవలసి ఉంటుంది.

17. నిర్దేశించిన సమయము తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులోను ఆమోదింపబడవు.

18. ఆమోదము పొందిన టెండర్ సంస్థ యొక్క EMD మొత్తం తప్ప మిగిలిన టెండర్‌దారు EMDని టెండర్ తెరచిన 15 రోజులలో తిరిగి A/c Payee చెక్కు ద్వారా లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా టెండర్ దాఖలు చేసిన సంస్థ పేరు మీద తిరిగి చెల్లింపబడుతుంది. ఆమోదము పొందిన టెండరుదారు యొక్క EMD ని సరఫరా కాలపరిమితి పూర్తి అయ్యేంతవరకు సంస్థాన్ యందు EMD డిపాజిట్‌గా ఉంచబడుతుంది.

19. టెండర్ ఖాయపరచిన తర్వాత నిర్ణీత నమూనా పత్రములో కమిటీ విధించే నిబంధనలకు బద్ధుడై ధుని కట్టెల సరఫరా చేయగలమని సంస్థ హామీ పత్రము వ్రాసి ఇవ్వవలెను.

20. టెండర్ దారుని యొక్క సరఫరా, సంతృప్తికరంగా ఉన్నచో ఆమోదింపబడిన నియమ నిబంధనలకు అనుసరించి టెండర్ యొక్క కాలపరిమితి పొడిగింపునకు అవకాశము ట్రస్ట్‌బోర్డు కలిగి ఉంటుంది. అటువంటి సమయములో ఇరుపక్షాల ఆమోదమును వ్రాతపూర్వకముగా చేసుకొనవలెను.

21. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ధర్మకర్తలు, సిబ్బందితో ఎటువంటి లావాదేవీలు కలిగి వున్న వ్యక్తులు, లేదా రక్తసంబంధికులు ఈ టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.

22. టెండరు ధరఖాస్తు పై ఎటువంటి కొట్టివేతలు లేదా దిద్దుబాట్లు ఉండరాదు. టెండరు దారులు కేవలం నలుపురంగు బాల్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించవలెను.

23. గతంలో సంస్థాన్ టెండర్‌లో అనుమతి పొందిన రిటైల్ వర్తకదారులు/వివిధ సంస్థలు/ ఏజన్సీలు- సరుకుల సరఫరాలలో/సేవలలో నాణ్యత లోపం మరియు జ్యాపం చేసిన వారు మరియు సంస్థాన్‌ట్రస్ట్‌కు బకాయిలువున్న వారు ఈ టెండర్‌లో పాల్గొనుటకు అనర్హులు.

కార్యవర్గము

ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

**(రి.నెం.646/92)**

**దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 060**

**ఫోన్: 24066566**

www.saisansthan.in

---

## ధుని కట్టెల సరఫరా కొరకు టెండర్ దరఖాస్తు.

| ఏజెన్సి యొక్క యజమాని/ పాస్ సైజు ఫోటో పాస్ పోర్టు సైజు |
|---|

1. సంస్థ పేరు :

2. చిరునామా :

3. GST రిజిస్ట్రేషన్ నెం :
   (కాపీ జతపరచవలెను)
4. ఇన్‌కమ్‌ట్యాక్స్ పాన్ నెం:
   (కాపీ జతపరచవలెను)
5. ధరావత్తు మొత్తం
   రూ.________________
   డి.డి. నెం.___________
   తేది: ________________
   బ్యాంక్ : _________________

   శాఖ : _________________
   చెల్లుబాటు అగు తేది:

6. **టెండర్ దారుని యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ______________________________**

   **అకౌంట్ దారుని పేరు ____________________________________________________**

   **బ్యాంక్ పేరు __________________________________**

   **బ్యాంక్ బ్రాంచ్ పేరు ____________________________**

   **IFSC Code. _________________________________**

   **(గమనిక: బ్యాంక్ పాస్ బుక్ యొక్క మొదటి పేజి కాపీని జతపరచవలెను)**

**నేను/మేము పెన్ప పేర్కొనబడిన వివరములు సరి అయినవి అని ధృవీకరిస్తూ, ధుని కట్టెల సరఫరా విషయములో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వారి నియమ నిబంధనలకు లోబడి సరఫరా చేయడానికి వాగ్దానము చేయుచున్నాను.**

తేది: సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

చిరునామ:

ఫోన్ నెం:

**సరఫరా చేయవలసిన ధుని కట్టెలు(చిన్న మొద్దులు) వివరములు**

***(హమాలి, సరఫరా, రవాణా, ట్యాక్స్‌లు, మరియు ఇతర ఏదైనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి).***

| క్రమ సంఖ్య | పేర్లు | క్వాలిటి | పరిమాణము నెలకు సుమారు | **తెలంగాణ మార్కెట్ల ధరల ప్రకారము (క్వింటల్ ధర)** |
|---|---|---|---|---|
| **1** | వేప | ఎండినవి | **1** క్వింటల్ | |
| **2** | మేడి | ఎండినవి | **1** క్వింటల్ | |
| **3** | రావి | ఎండినవి | **1** క్వింటల్ | |
| **4** | మర్రి | ఎండినవి | **1** క్వింటల్ | |
| **5** | దుర్వి | ఎండినవి | **1** క్వింటల్ | |

తేది:

సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

ఫోన్ నెం.